# ప్రభుత్వం ప్రతి మండలంలో గోశాలను ఏర్పాటు చేయాలి..

## జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**వెల్దండ, మే 21 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతి మండలానికి గోశాలను ఏర్పాటు చేయాలని జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని కర్రెవాణిపల్లి వద్ద ఏర్పాటు చేసిన గురునానక్ గోశాలలో ఉన్న కోడేద్దుల పంపిణీ కార్యక్రమానికి జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై, నిర్వాహకులు తారాసింగ్, నియోజకవర్గ ఇన్‌చార్జి యెన్నం శేఖర్‌రెడ్డితో కలిసి రైతులకు 45 కోడేద్దులను అందించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ అఖండ భారతదేశంలో గోవులను పూజించడం మన సాంప్రదాయమని, గోవులను రక్షించుకుంటే ఆరోగ్యకరమైన, శాంతియుతంగా ఉంటారన్నారు. అక్రమ మార్గంలో గోవులను తరలించడం, చంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గోశాలలో గోవులను రక్షించి రైతు లబ్ధి కోసం కోడేద్దులను అందించడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు చైర్మన్ రాంపాల్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డి, నాయకులు శ్యాంసుందర్, రామస్వామి, రైతులు తదితరులు ఉన్నారు.



రైతులకు కోడేద్దులను అందజేస్తున్న జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# డీజే మోత.. పడుద్ది వాత..!



- రాత్రి 10దాటితే శబ్ద కాలుష్యం చేయొద్దు..
- డీజే సౌండ్స్..బ్యాండ్ మేళాలతో ఇబ్బంది పెడితే చర్యలు
- ఇటీవలే సుప్రీం కోర్టు మార్గదర్శకాలు..
- అనుమతి దాటి ఒక్క నిమిషం

ఆలస్యమైనా సీజ్ : ఎస్పీ నరసింహ

ఇకపై ఇష్టారీతిగా డీజే సౌండ్లు, బ్యాండ్ మేళాలతో శబ్ద కాలుష్యం చేస్తూ జనాలకు ఇబ్బంది కలిగిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలకు పోలీస్ యంత్రాంగం సిద్ధమైంది. శుభకార్యాలు, ఊరేగింపులు ఇతర కార్యక్రమాలకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలని అనుమతి దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా వాహనాలు, పరికరాలు సైతం సీజ్ అవుతాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.. ఇప్పటి వరకు ఒక లెక్క ఇక ముందు ఒక లెక్క. అవును ఇది నిజం. సుప్రీం కోర్టు తాజా మార్గర్శకాలతో ఇక ముందు పోలీసులు దూకుడు పెంచనున్నారు. అనుమతికి మించి హద్దులు దాటితే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

– మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే21, ప్రభాతవార్త

అర్ధరాత్రి సమయాల్లో డీజే వినియోగించడం ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతారని చెప్పడంతో ఎలాంటి సందేహం లేదు. అయితే శుభకార్యం చేసుకునే వారికి ఉండే ఉత్సాహం, సంతోషం అందరికీ ఉండాల్సిన అవసరం లేదు కదా..ఒక కుటుంబానికి సంబంధించిన కార్యం వల్ల వందలాది కుటుంబాలు ఇబ్బంది పడడం అనేది ఎంత వరకు సమంజసం. ఇదే విషయమై చాలా సందర్భాల్లో పంచాయితీలు జరిగి కొట్టుకుని, కేసులు కూడా పెట్టుకునే దాకా వెళ్లారు. ఇష్టారీతిగా మద్యం సేవించి పెద్ద పెద్ద శబ్దాలతో డ్యాన్సులు చేస్తూ రోడ్లపై విచ్చలవిడిగా వ్యవహరించడం తరుచూ జరిగే సంఘటనలే. ఇలాంటి వాటిపై చాలా మంది చూస్తూ చూడనట్టు వెళ్లాల్సి వచ్చేది.

**డయల్ 100కు పెరిగిన ఫిర్యాదులు..**

అధిక శబ్దాల కారణంగా ప్రజలతో పాటు వ్యాధిగ్రస్తులు ఇబ్బందులకు గురవుతుండడంతో అర్ధరాత్రి వేళల్లో డయల్ 100కు ఫిర్యాదులు పెరిగాయి. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. వీటిని అనుసరించి రాత్రి 10గంటలు దాటితే ఎలాంటి సౌండ్స్ వినియోగించడం కానీ, వాయిద్యాలు ఉపయోగించడం కానీ చేయరాదు. అయితే డీజేలు, బ్యాండ్ మేళాలు పూర్తిగా నిషేధం కాదు. వాటిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని రాత్రి 12గంటలలోపు శుభకార్యాలు , ఊరేగింపులు,బ్యాండ్ మేళాలు వాయిద్యకారులు ఆర్థిక కష్టాలను పరిగణలోకి తీసుకొని వెసులుబాటు కల్పించారు. ఇచ్చిన గడువుకు మించి ఒక్క నిమిషం ఆలస్యమైనా డీజే సౌండ్స్, వాహనం ఇతర పరికాలను సీజ్ చేస్తామని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**పిల్లలు,వృద్ధులు, మూగజీవులు..**

అతి భయంకర డీజే శబ్దాల వల్ల పసిబిడ్డలకు, వృద్ధులకు, మూగజీవులకు, ముఖ్యంగా హృదయ సంబంధ వ్యాధులతో బాధ పడే వారికి చాలా ప్రమాదం. ఈ విషయం గుర్తెరిగి ప్రతి ఒక్కరు మెలిగితే అందరికీ మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. సహజంగానే ప్రతి కుటుంబలో పిల్లలు, వృద్ధులు ఉండడం సహజం. మరి ఒకరి వ్యక్తిగత కుటుంబానికి సంబంధించిన కార్యాల్లో ఇష్టారీతిగా అనుమతి లేకుండా శబ్దాలతో అందరినీ ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు ఆమోదయోగ్యం ఒక్క సారి ఆలోచిద్దాం. ఇది ప్రతి ఒక్కరి సమస్యగా భావించి మెలుగుదాం.

**అతి సర్వత్ర వర్జయేత్..**

ప్రతి మనిషి జీవితంలోనూ ప్రతి పనికీ కొన్ని హద్దులుంటాయి. ఎవరైనా ఏ పనైనా చేసే ముందు మర్యాదపూర్వకంగా ఉండేలా చూసుకోవాలి. ఏ విషయంలోనూ అతి ప్రవర్తించకూడదు. ఎవరి హద్దుల్లో వారు ఉంటే ఇతరులు కూడా వారితో మర్యాదపూర్వకంగా ఉంటారు. ఆరోగ్యంవిషయంలోనూ అంతే. ఏది పడితే అది తినడం ఇష్టారీతిగా ఉండడం మంచిది కాదని నిపుణులు చెబు తున్నారు. శుభకార్యం చేసుకున్నప్పుడు రకరకాల మ్యూజిక్ శబ్దాలతో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఉండడం అనేది సర్వసాధారణం. అయితే అది మితిమీరితే అందరికీ ప్రమాదమని తెలుసుకోవాలి. దానికి ఏకోర్టులు, పోలీసులు, ఎవరో పెద్దలు..వ్యక్తులు చెప్పాల్సిన అవసరం లేదు కదా. సమాజ హితం కోసం ఎవరికి వారే ఇది తెలుసుకుని ముందుకు సాగితే మంచిది.

**ఎలాంటి పైరవీలు తావులేదు..**



డీజే వినియోగం ఎలాంటి పైరవీలకు తావు లేదు. శుభకార్యాలకు డీజే, బ్యాండ్ వాయిద్యాలు వినియోగించే వ్యక్తులు ముందుగానే పోలీసుల నిబంధనల మేరకు అనుమతులు తీసుకోవాలి. ఇచ్చిన గడువుకు మించి ఒక్క నిమిషం ఆలస్యమైనా డీజే సామాన్లు, ఇందుకు వినియోగించిన వాహనం సీజ్ చేసిన స్టేషన్‌కు తరలిస్తాం. సదరు వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేస్తాం.

– కే నరసింహ,ఎస్పీ, మహబూబ్‌నగర్

# ధరణి పేరుతో లక్షల కోట్ల అవినీతి..!

## కొందరు ముఖ్య నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నారు

## మీడియా సమావేశంలో సీఎల్పీ నేత మల్లుభట్టివిక్రమార్క



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు భట్టవిక్రమార్క

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌తో భూ దందా చేస్తుందని,లక్షల కోట్ల అవినీతి జరిగిందని సీఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్క ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం రుక్కంపల్లి శిబిరం వద్ద సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంపదను వచ్చే ఎన్నికల్లో దేశంలో ఖర్చు పెట్టడానికి సీఎం కెసిఆర్ రాష్ట్రాన్ని దోచేస్తున్నాడని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు అనుసరిస్తూ మరికొద్ది రోజుల్లో ఇతర పార్టీల ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని వెల్లడించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామన్న భరోసా ప్రజల్లో కల్పిస్తున్నాడని చెప్పారు. అనంతరం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర ఏండ్లు అవుతుందన్నారు. అన్ని వర్గాల్లో అసంతృప్తి మిగిలిందని, తాము మోసపోయామని ప్రజల్లో ఒక రకమైన భావన వచ్చేసిందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలాన్ని ఇస్తుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం ఎన్నికల ఫలితాల మాదిరే రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి,ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గుర్రై తండ్రికొడుకులు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బిజనపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో పిడుగుపాటుకు గుర్రై తండ్రికొడుకులు మృతి చెందారు. మృతులు పాపకంటి నాగయ్య, పాపకంటి రమేష్‌గా స్థానికులు గుర్తించారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురియడంతో చెట్టు క్రింద నిలబడి పోన్ మాట్లాడుతుండగా ఒక్కసారిగా పిడుగు పడటంతో ఘటనలో తండ్రికొడుకులు ఒకే సారి మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పిడుగు పాటుకు గుర్రై తండ్రికొడుకులు మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

# దేవరకద్రలో ఆగుతున్న ఎక్స్‌ప్రెస్ రైళ్ళు..!

**దేవరకద్ర,మే 21 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతున్నాయి. దేవరకద్రలో చాలా ఏళ్ళ నుండి ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆపాలని మండలంతో పాటు పరిసర ఇతర మండలాలకు చెందిన చాలామంది ప్రయాణికులు కోరారు. వచ్చిన ప్రతినాయకుడికి మొరపెట్టుకొన్నారు. ఆ కల చాలా రోజుల తరువాత నిజమైంది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారుల ప్రత్యేక చొరవతో దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు గత రెండు నెలలుగా ఆగడం ప్రారంభమైంది. దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటి, తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతున్నాయి. దీంతో చాలామంది హైద్రాబాద్, కర్నూల్ వైపు వెళ్ళే ప్రయాణికులు ఈ రైళ్ళలో ప్రయాణం చేస్తున్నారు. అసలు దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతాయా లేదా..చాలా మంది అనుమానంతో మండల ప్రజలు ఉండేవారు. కాని ఏ సమస్య లేకుండా దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగడంతో వారి అనందానికి అవ్వుధుల్లేకుండా పోయింది. ఈ విషయంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతున్నాయన్న విషయం తెలిసేలా ఇంకా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఈ సౌకర్యాన్ని మండల ప్రజలతో పాటు పరిసర మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకొంటే ఎంతో బాగుంటుంది.




దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో ఆగిన ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ రైలు

**ఎమ్మెల్యే వల్లే సాధ్యం :**



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగడానికి ఆస్కార మేర్పడింది. దేవరకద్రలో చాలా రోజులుగా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆ సమస్యే లేదు. ఈ విషయంలో నాయకులు, సంబందిత అధికారులు అందరూ బాగా సహకరించారు. దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతుండటంతో చాలా ఆనందంగా ఉంది. దీంతో మండల ప్రజల తరపున ఎమ్మెల్యే ఆలకు, రైల్వే అధికారులను ప్రత్యేక కృతజ్ఞతలు.

– బండ హన్మిరెడ్డి, యూత్‌నాయకుడు దేవరకద్ర

# సంస్కరణల సృష్టికర్త.. దేశానికి రాజీవ్‌గాంధీ సేవలు ఎనలేనివి

## డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజీవ్‌గాంధికి ఘన నివాళి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 21 ప్రభాతవార్త :** భారతదేశానికి ఆరవ ప్రధానిగా సేవలందించి దేశానికి కమ్యూనికేషన్ వ్యవస్థను ఐటి వ్యవస్థను పరిచయం చేసి ఆ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సంస్కరణల సృష్టికర్త రాజీవ్‌గాంధి అని డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధి వర్ధంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.మధుసూదన్‌రెడ్డి రాజీవ్‌గాంధి దేశానికి చేసిన సేవలను స్మరించుకుని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిఎంఆర్ నేతలు

# తెలంగాణ సంక్షేమ పథకాలు భారతదేశానికే ఆదర్శం..

## సమస్యల పరిష్కారమే తెలంగాణ సర్కార్ అజెండా

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త :** తెలంగాణ అభివృద్ధి దేశానికి ఆదర్శమని తెలంగాణ వ్యవసాయ, సంక్షేమ పథకాలు అమలు చేయాలని దేశవ్యాప్తంగా డిమాండ్ మొదలైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం, ఏదుట్ల గ్రామంలో 200 మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత భవిష్యత్తులో దేశంలోని అన్ని రాష్ట్రాలలో తెలంగాణ పథకాలు విధిగా అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సమస్యల పరిష్కారమే తెలంగాణ సర్కార్ ఎజెండా అన్నారు. ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు, సాగునీటి రాకతో ప్రతి చేతికి ఉపాధి అందించిన మంత్రి తెలిపారు. 9 ఏళ్లలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముందుచూపు కారణంగా తెలంగాణ గ్రామాల స్వరూ పం ప్రజల జీవన ప్రమాణాలలో సమూల మార్పు సాధ్యమైందన్నారు. నాడు తెలంగాణ కోసం, నేడు దేశంకోసం కెసిఆర్ పోరాటం మొదలైందన్నారు. తెలంగాణ మోడల్ దేశ వ్యాప్తంగా అమలు కావాలని దేశంలోని వనరులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజల జీవితాల్లో మార్పులు రావాల నేదే కెసిఆర్ ఆకాంక్ష అన్నారు. మహారాష్ట్ర నుండి మార్పు మొదలవుతుందని మంత్రి అన్నారు.



ఏదుట్ల గ్రామంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి



డప్పు వాయిద్యాలతో మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం నీరుగార్చింది

## ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్

## విలేఖరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 21 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 38వేల కోట్లతో పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు సంబంధించి 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం కోసం జూరాల నుంచి గ్రావిటి ద్వారా నీటిని తరలించేలా డిజైన్ చేయడం జరిగిందన్నారు. రీ డిజైన్ పేరుతో కెసిఆర్ మళ్లీ 2015లో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి భూమిపూజ చేశారని, భూమిపూజ అనంతరం ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మూడేళ్లలో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికి, 8 ఏళ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదన్నారు. ఇప్పటికీ ప్రాజెక్టులో 60 శాతం పనులు కూడా పూర్తి చేయకపోవడానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రుల, ఎమ్మెల్యేల నిర్లక్ష్య వైఖరి కారణమని జిఎంఆర్ పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డిపై కేసులు వేసిన నాయకులు టిఆర్ఎస్‌లోనే ఉన్న సంగతి మరవద్దని గుర్తు చేశారు. ఒకవైపు పాలమూరు, రంగారెడ్డి తర్వాత ప్రారంభించిన కాళేశ్వరం పూర్తయినా నేటికి పాలమూరు, రంగారెడ్డి పనులు పూర్తి చేయకపోవడం బిఆర్ఎస్ ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై కెసిఆర్ ప్రభుత్వం వివక్ష చూపుతుంటే ఇక్కడి మన ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మరి ముఖ్యంగా కర్వెన ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి చేయడంలో దేవరకద్ర కాంట్రాక్టర్, ఎమ్మెల్యే పూర్తిగా విఫలం చెందారని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి

# వ్యవసాయానికి స్వర్ణయుగం..

- రైతుబంధుతో పెట్టుబడి తిప్పలు లేవు..
- సబ్సిడీ కింద ఎరువులు, విత్తనాలు..
- పంటకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోళ్లు..
- గోదాం ప్రారంభంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్




గోదాంను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త :** స్వరాష్ట్రంలో వ్యవసాయానికి స్వర్ణయుగంగా మారిందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.కోటీ 84లక్షలతో 2500 మెట్రిక్ టన్నుల పరిమాణంతో నిర్మించిన నూతన గోదామును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు పెట్టుబడి, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్, సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందిస్తున్నదన్నారు. ధాన్యం కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. నేడు తెలంగాణ దేశానికే అన్న పెట్టే స్థాయికి ఎదిగిందంటే అదంతా సీఎం కేసీఆర్ కృషి వల్లే సాధ్యమైందన్నారు. గతంలో ధాన్యం నిలువ ఉంచడానికి గోదాములు సైతం లేవన్నారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలెదన్నారు. డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్ కోరమోని వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు భాస్కరరావు, కౌన్సిలర్లు కిషోర్, నర్సింహులు, పాషా, మోతీలాల్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

**పాలమూరు జిల్లా క్లబ్ కార్యదర్శికి సన్మానం**

పాలమూరు జిల్లా క్లబ్ నూతన కార్యదర్శిగా ఎన్నికైన మల్లు నర్సింహారెడ్డి మంత్రిని క్యాంప్ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అఖండ విజయం సాధించిన మల్లు నర్సింహారెడ్డిని సన్మానించి అభినందించారు. మల్లు వెంట ప్రముఖ న్యాయవాది ప్రతాప్‌కుమార్, రవిప్రకాశ్, క్లబ్ ఈసీ మెంబర్లు ఉన్నారు.



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన పాలమూరు జిల్లా క్లబ్ కార్యవర్గం

## కుర్మిద్ద గ్రామంలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, మే 21 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని పలు ఆలయాలను దర్శించుకొని గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పడకల్ వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాలే పర్వతాలు, వర్కాల రాములు, భీమయ్యలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, దేవాలయాలాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు శేఖర్, కృష్ణారెడ్డి, బాలస్వామి, బాలరాజుగౌడ్, మల్లయ్య, పర్వతాలు, ఐలెన్, జంగయ్య, వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## నల్లమల్ల యువకుడికి భూషణ్ పురస్కార్ అవార్డు

**వెల్దండ, మే 21 ప్రభాతవార్త:** మానసిక దివ్యాంగ చిన్నారులకు సేవలు అందిస్తున్న నల్లమల్ల ప్రాంతం ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామానికి చెందిన చలమల శ్రీనివాసులు గౌడ్‌కు గ్లోబల్ స్కాలర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూషణ్ పురస్కార్ అవార్డును ప్రధానం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన స్టేట్ లెవల్ బెస్ట్ చైల్డ్ థెరపీ సెంటర్ ఫర్ ఆటిజం డైరెక్టర్ చలమల శ్రీనివాసులుగౌడ్ భూషణ్ పురస్కార్ అవార్డును పద్మ శ్రీ డాక్టర్ అలంపూర్ సాయిబాబా గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అందిస్తున్న వారిని సర్వే చేశారు. సర్వేలో హైదరాబాద్‌లో వీకెన్ థెరఫీ సెంటర్ ఫర్ ఆటీజం డైరెక్టర్ శ్రీనివాసులు గౌడ్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. శ్రీనివాసులుగౌడ్‌కు అవార్డు రావడం పట్ల నల్లమల్ల ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు ప్రజలు అభినందించారు.




## ఆడబిడ్డ వివాహానికి అభిమన్యుడి ఆర్థికసాయం

**ఇద్దరు పెండ్లి కూతుర్లకు రూ.10-చొప్పన అందజేత**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త :** ఆడబిడ్డల వివాహానికి తనవంతుగా ఆర్థికసాయం అందిస్తూ అన్నలా భరోసానిస్తున్నారు బీఆర్ఎస్ యువనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి. ఆదివారం రాజాపూర్ మండలం సింగమ్మగూడా తండాకు చెందిన సభావత్ శంకర్‌నాయక్ కూతురు చాందిబాయి వివాహానికి అభిమన్యురెడ్డి రూ.10వేల ఆర్థికసాయం ప్రకటించారు. అదే విధంగా మండలంలోని చొక్కంపేట గ్రామానికి చెందిన మంచాల లక్ష్మయ్య కుమార్తె హేమలత వివాహానికి కూడా రూ,10వేల ఆర్థికసాయం అందించారు. ఈ మేరకు అభిమన్యు యువసేన సభ్యులు వివాహ వేడుక వద్దకు చేరుకుని రూ.10వేల చొప్పున ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు మంచాల కృష్ణయ్య, నర్సింహానాయక్, సేవాలాల్ సేన అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు రంజిత్ నాయక్, వార్డు మెంబర్ జ్యోతి, మల్లేశ్, రఘు, పీర్యా, సంతోష్, బాలకోటి, లక్ష్మయ్య, చెన్నయ్య, యాదయ్య, నర్సింహులు, రాజు, శంకరయ్య.



## రాజాపూర్ పీఎస్‌లో రక్తదానం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యువత ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో రక్తదానం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా నిలిచారు. రక్తదానం చేసిన వారిలో కావాలి రామకృష్ణ, అల్లే మధు, బొల్లంపల్లి రాకేశ్, కడాల శ్రీశైలం, శ్రీనివాస్, హన్మగళ్ల వెంకటేశ్, మంచాల బాలరాజు, హన్మగళ్ల లవ కుమార్, మణికంట, బాలరాజు ఉన్నారు. వారందరికీ ఎస్సై వెంకట్‌రెడ్డి బ్లడ్ మాట్లాడుతూ రక్తం తక్కువ ఉన్న వారికి ఆదుకోవడానికి , తలసేమియా లాంటి బాధితులకు ఎప్పుడు రక్తం అవసరం ఉంటుందని ఆ కొరతను కొంత మేరైనా తగ్గించి సాయం అందించాలనే ఆలోచనతో శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## మేడికొండను మండల కేంద్రంగా గుర్తించాలని దీక్ష

**మద్దతు తెలిపిన బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిశోర్**

**గద్వాల ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలోని మేడికొండ మండలం కావాలని, దీక్ష శిబిరాన్ని సందర్శించి నిరాహార దీక్షలో అలంపూర్ బిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు ఆర్. కిశోర్ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మా పార్టీ తరపున మేడికొండ మండలం కావడానికి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని,అన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాన్ని మండలం చేస్తే అభివృద్ధి చెందుతుందన్నారు. వీరివెంట అయిజ మాజీ ఎంపిటిసి జయన్న ముని, రామకృష్ణ, ద్వారకా రాముడు,ఆనంద్, విజయ్,అనిల్, ఆనంద్, లక్ష్మన్న, మహేష్, మల్లేష్, తరుణ్, మేడికొండ గ్రామ ప్రజలు, మేడికొండ సాధన కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ షిరిడీ సాయిబాబా శ్రీ రామాలయం నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట

**గద్వాల ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ మండలంలోని క్యాతూర్ గ్రామంలో శ్రీ షిరిడీ సాయిబాబా శ్రీ రామాలయం నూ తన దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో దేవాలయ నిర్మాణకర్త డా. గోవర్ధన్ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొని దేవాలయంలో విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని ఇలాంటి కార్యక్రమాలు పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని ఎందుకంటే మన జీవితంలో ఎప్పుడు సంతోషం ఉంటుంది అంటే ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే అని ఆయన కొనియాడారు. భగవంతుని ఆజ్ఞ లేనిదే ఏది జరగదని మనమంతా నిమిత్త మాత్రులమేనని మన కర్తవ్యాన్ని మనం చేస్తూ పోతూ ఉండాలన్నారు. మంచి మార్గంలో నడవాలటే మనకు దేవాలయాలు ముఖ్యమైనవన్నారు. అందుకే దేవాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు మనశ్శాంతిగా ఉండాలన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కరాటే సత్యం, ప్రధాన కార్యదర్శి నరసింహాచారి,శివకుమార్ పాల్గొన్నారు.



# మన్యంకొండలో తిరుచ్చిసేవపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

**దేవరకద్ర,మే21 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామి వారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం**



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు



స్వామివారికి మహామంగళ హారతి ఇస్తున్న అళహరి రామకృష్ణ

## దేశ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచిన ఘనుడు రాజీవ్‌గాంధీ

**కల్వకుర్తి, మే 21, ప్రభాతవార్త:** ప్రపంచ దేశాల సంపతికి ధీటుగా మన దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి దేశ పురోగాభివృద్ధిలో రాజీవ్‌గాంధీ చేసిన పాలన ఇప్పటికి దేశ ప్రజల్లో చెరగని ముద్రగా నిలిచిపోయిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే దేశానికి పట్టుకొమ్మలైన పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందే దిశగా కొనసాగుతుందన్నారు. తొలిసారిగా పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. ప్రపంచ దేశాలతో పాటు భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు నడిపించిన దార్శనికుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి స్వార్థ చింతన లేని, దేశ ప్రయోజనాలు కాపాడే పునాదులపై పనిచేస్తూ ప్రాణాలర్పిస్తున్నారని, ఇదే తరహాలో ఇందిరగాంధీ, రాజీవ్‌గాంధీ బలిదానాలను గుర్తు చేశారు. యువతకు రాజీవ్‌గాంధీ మార్గదర్శిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాహుల్, నాయకులు జగన్, గోపాల్, బాలరాజు, నానియాదవ్, షాకేర్, జంగయ్య, ఆరీఫ్, గణేష్‌యాదవ్, భరత్‌రెడ్డి, ఆంజనేయులు, శంకర్, గణేష్, శివయాదవ్ తదితరులు ఉన్నారు.




రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దండ, మే 21 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు రాఘాయిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి గోలి శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేయించి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాఘాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ సీనియర్ నేత బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలకు భారీ సంఖ్యలో ప్రజానీకం హాజరై ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, నాయకులు జంగయ్యయాదవ్, గోరటి శ్రీను, దార్లకుమార్, అంజ్యానాయక్, అంజయ్య, పత్యానాయక్, చెర్క రేవతి, నాగులునాయక్, సుభాష్, చంద్రకాంత్‌రెడ్డి, నిరంజన్, స్కైలాబ్,ఆనంద్, అలీ, శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, గోలి శ్రీనివాస్‌రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



గోలి శ్రీనివాస్‌రెడ్డి చేత కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్సీ, జెడ్పీ వైస్ చైర్మన్

## రాజీవ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు

**గద్వాల ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలో గద్వాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమా వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశంకోసం ప్రాణాలను ఇచ్చిన గొప్పవ్యక్తి, దూరదృష్టితో ఇండియాలో ఐటి సెక్టార్‌ను గాని, ఇప్పుడు వాడుతున్న మొబైల్ ఫోన్లు గాని ఇలా ఎన్నో గొప్పగొప్ప పనులు తాను ప్రధానమంత్రి అయినప్పుడు చేశారు. దేశాన్ని ఉగ్రవాదులతో కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఉగ్రవాదుల మీద చాలా కఠినంగా ఉండే ప్రధానమంత్రి అంటే రాజీవ్‌గాంధి అని చెప్తారు. అందువల్లనే అతనిని హతమార్చడం జరగిందన్నారు. దేశంకోసం ప్రాణాలిచ్చిన గొప్ప వ్యక్తి రాజీవ్‌గాంధి అని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు గౌస్, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, గట్టు మండల అధ్యక్షులు మభశ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కిఫాయత్, కౌసర్‌బేగ్, శివరాజ్, ఇలియాస్, విజయ్‌కుమార్, ఖాజా, మైను, వీరేష్, వినోద్, కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజీవ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు

## మునీరాబాద్ రైల్వేలైన్‌కు రాబోతున్న మహార్ధశ..

- ఈ ఏడాది సాధారణ బడ్జెట్‌లో రైల్వేలైన్‌కు రూ.345 కోట్లు కెటాయింపు
- గత ఏడాదితో పోల్చుకొంటే రూ.56కోట్లు అధికం
- ఆనందంలో ప్రయాణికులు

**దేవరకద్ర,మే 21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-మునీరాబాద్ రైల్వే లైన్‌కు మహార్ధశ రాబోతుంది.ఈ ఏడాది సాధారణ బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్‌కు రూ.345 కోట్లు కెటాయించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లో ఈ రైల్వే లైన్‌కు ఈ నిధులను కెటాయించడం జరిగింది.మహబూబ్‌నగర్ నుండి మునీరాబాద్ వరకు 244 కిలోమీటర్ల మేర ఈ రైల్వేలైన్ ఉంది.ఈ రైల్వేలైన్‌ను 1997-98లో ఆమోదముద్ర అభించింది. రూ.1723 కోట్ల అంచనా వ్యయంతో ఈ రైల్వేలైన్ చేపట్టడం జరిగింది. ప్రస్తుత ం ఈ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.ఈ రైల్వేలైన్‌కు గత ఏడాది బడ్జెట్‌లో రూ.289 కోట్లను మంజూరు చేశారు. ప్రసు త్తం ఈ ఏడాది రూ.345 కోట్లు కెటాయించారు.అయితే గత ఏడాదితో పోల్చుకొంటే ఈ ఏడాది రూ.56కోట్లు అధికంగా ఈ రైల్వేలైన్‌కు కెటాయించడం జరిగింది. దీంతో ప్రయాణికులు, ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఈ నిధుల కెటాయింపుతో పనులు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.మహబూబ్‌నగర్ నుండి మక్తల్ వరకు పలు పనులతో పాటు రైల్వే అండర్ వంతెన నిర్మాణాన్ని చేపట్టారు.దేవరకద్ర-కృష్ణా వరకు దాదాపు 60 కిలోమీటర్ల పనులు కూడ పూర్తయ్యాయి.కరోన కన్న ముందు ఈ మార్గంలో జక్లేర్ వరకు ప్యాసింజర్ రైలు వెళ్ళేది. కరోన తర్వాత ఈ మార్గంలో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం మాత్రం గూడ్స్ రైళ్ళ రాకపోకలు కొనసాగుతున్నాయి.

**2017 నుండి నిధుల కెటాయింపు ఇలా..**

మహబూబ్‌నగర్-మునీరాబాద్ రైల్వేలైన్‌కు గత 6ఏళ్ళుగా నిధుల కెటాయింపు ఈ విధంగా ఉంది. 2017-18లో రూ.300కోట్ల నిధులను కెటాయించారు. అలాగే 2018-19లో రూ.275,2019-20లో రూ.275,2020-21లో రూ.240కోట్లు,2021-22లో రూ.149 కోట్లు,2022-23లో రూ.289కోట్లు,2023-24లో రూ.345 కోట్ల నిధులు మంజూరయ్యాయి.



దేవరకద్రలో మునీరాబాద్ రైల్వేలైన్

## నేడు జరిగే సీఎం కప్‌కు ఏర్పాట్ల పరిశీలన..

**మక్తల్,మే 21 ప్రభాతవార్త :** నేడు నారాయణపేట జిల్లాలో నిర్వహించే సీఎం కప్ 2023 కప్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి జిల్లా క్రీడల అధికారి కృష్ణమాచారి మాట్లాడుతూ అన్ని క్రీడల అసోసియేషన్ సభ్యులందరు బాధ్యతగా విధిగా సహకరించి నేడు ఉదయం 8 గం.లనుండి నారాయణపేట జిల్లాలో జరిగే క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. క్రీడా మైదానాన్ని పరిశీలించి ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు గోపాలం, అనంతసేన, నర్సింహులు, అంబరీష్, సాయినాథ్ పాల్గొన్నారు. ఈక్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే, కలెక్టర్‌లు హాజరవుతారని జిల్లాకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, అధికారులు, అనధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

## ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు



**వెల్దండ, మే 21 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో బొడ్రాయి పున: ప్రతిష్ట పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం గణపతిపూజా, అవాహిత, దేవతపూజాలు, సామూహిక హోమాలు, గ్రామ బలి, దేవత హోమాలు, ధాన్యాధివాసం, ఫలపుష్పదివాసం పూజలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు హజరై హోమ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు ఉత్సవాలకు హజరైన ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఎంపీటీసీ రాములు, నాయకులు జంగయ్య యాదవ్, బన్నె శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు





**వంగూరు,మే 21 ప్రభాతవార్త:** పిడుగుపాటుకు గురై మృతి చెందిన కటికర్ల కృష్ణమ్మ కుటుంబాన్ని ఆదివారం ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు వేర్వురుగా పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కటికర్ల కృష్ణమ్మ అంతిమయాత్రలో పాల్గొని కొద్దిసేపు పాడే మోశారు. మృతురాలి కుటుంబానికి పార్టీ పరంగా ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీసెల్ మండల అధ్యక్షులుగా ముదిగొండ రమేష్



**వెల్దండ,మే 21 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా వెల్దండ మండల కేంద్రానికి ముదిగొండ రమేష్‌ను ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ఆదేశానుసారం ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, శేఖర్, పుల్లయ్య, జోగయ్య, మధుసూదన్‌రెడ్డి, ఎర్ర శ్రీను, గోపాల్ నాయక్, హామీద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## శ్రీ వీరభద్ర డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి,మే21 ప్రభాతవార్త:** జిల్లాకేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా సమీపంలో అమరవాయి ఎంపిటిసి గోపాల్‌రెడ్డి కుమారుడి నూతన శ్రీ వీరభద్ర డెంటల్ క్లినిక్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే డెంటల్ క్లినిక్‌లో పరికరాలను పరిశీలించారు.జిల్లాగ్రంథాలయచైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిటిసి గోపాల్‌రెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తూం కృష్ణారెడ్డి, చక్రధర్‌రెడ్డి, రాధాకృష్ణరెడ్డి, మహేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తా..

**యూత్ కాంగ్రెస్ పదవికి రాజీనామా**

**ఇటిక్యాల,మే 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ రవి, అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తూ సామాన్య కాంగ్రెస్ కార్యకర్తగానే పని చేస్తానని వివరిస్తూ ఆదివారం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞకు ఫ్యాక్స్ ద్వారా పంపించినట్లు సర్పంచ్ రవి తెలిపారు. అలంపూర్ తా లూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తాను సరైన న్యాయం చేయలేకపోతున్నానని కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని తన రాజీనామా పత్రంలో వివరించినట్లు రవి తెలిపారు.



# గ్రామాలలో అభివృద్ధి ఏది?

- కార్లలో తిరుగుతూ పల్లెబాట కార్యక్రమం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏవి
- గ్రామ సర్పంచ్‌కు కూడా ఇంటిమేషన్ ఇవ్వకుండా పల్లెబాట కార్యక్రమం
- మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కెఎం నారాయణ, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహ్మదాబాద్,మే 21 ప్రభాతవార్త:** గ్రామాల్లో అభివృద్ధి ఏది అని గ్రామ సర్పంచ్‌లకు కూడా ఇంటిమేషన్ ఇవ్వకుండా పల్లెబాట కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కెఎం నారాయణ, ఎపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు అన్నారు. ఆదివారం మహ్మదాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు కెఎంనారాయణ, పిఎసిఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు అన్నారు. ఆదివారం మహ్మదాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు కెఎం నారాయణ మాట్లాడుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేశామని గారడీ మాటలు చెప్పి మరోసారి మోసంచేసి మళ్లీ ఎన్నికల్లో గెలిపించేందుకే మాయమాటలతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకే పల్లె బాట కార్యక్రమమని చేసింది గోరంత చెప్పేది కొండంత అన్నారు. బిఆర్ఎస్ నాయకులు గ్రామ పంచాయతీ నుంచి వచ్చిన నిధులు కూడా మా అభివృద్ధి అని చెప్పుకోవడం ఏంటని ఎప్పుడో వేసిన రోడ్లకు, గోడలకు ఇప్పుడు శంకుస్థాపన చేయడం ఏంటని ప్రశ్నించారు. నేడు పల్లెబాటలు బిఆర్ఎస్ నాయకులు గ్రామంలో సమస్యలు తెలుసుకోకుండ శిలాఫలకాలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి ఎప్పుడో వేసిన సిసి రోడ్లకు, ఎప్పుడో చేసిన పనులకు ఇప్పుడు శంకుస్థాపన చేసి వెళ్లిపోతున్నారని పల్లెబాట అంటే గ్రామంలో పర్యటించి ప్రతి కాలనీ గుండా తిరుగుతూ గ్రామ సమస్యలు తెలుసుకోవాలన్నారు. కనీసం కొన్ని గ్రామాలలో గ్రామ సర్పంచ్‌కు కూడా ఇంటిమేషన్ ఇవ్వకుండా కార్యక్రమాలు చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇస్తున్నామంటూ ప్రతి గ్రామంలో పెద్దపెద్ద ఫెక్సీలు వేసుకోవడం ఏంటని మండిపడ్డారు. బిఆర్ఎస్ చెప్పిన సంక్షేమ పథకాలు మాటలే గాని ప్రజలకు సంవత్సరాలు గడుస్తున్నా పథకాలు అందడం లేదన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చింది ఏమిటో తెలంగాణ సొమ్ముని తీసుకెళ్లి పంజాబ్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు పెడుతున్నారు. చేయని పనులను చేసినట్లు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పనులను నెరవేర్చకుండా అభివృద్ధి చేయని పనులు కూడా చేయడం ఏంటని రైతులకు రుణమాఫీ చేయకపోవడం నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం పంట నష్టపోతే పంట నష్టం కూడా ఇవ్వకపోవడం రైతులకు అందాల్సిన సబ్సిడీలు అందకపోవడం ఒక్కరికి దళితబంధు ఇచ్చి దళితుల్లో చిచ్చుపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎస్సీ కార్పోరేషన్ కింద ప్రతి రైతులకు ఈ యూనిట్లు ద్వారా అందించడం జరిగేదని ఆరోగ్యశ్రీ లేక నిరుపేదలు వైద్యానికి నోచుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో టిపిపిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు, మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కెఎంనారాయణ, ఈసా బస్రావి, పుల్లయ్య, విష్ణు వర్ధన్‌రెడ్డి, కృష్ణ, సందీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ


మణిగిల్లలో ఎల్లగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమండడి,మే 21 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పలుస ఎల్లగౌడ్ మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గతరెండు రోజుల క్రితం గుండెపోటుకు గురై ఎల్లగౌడ్ మృతి చెందిన సంఘటనను తెలుసుకున్న మంత్రి ఆదివారం మణిగిల్ల గ్రామంలోని ఎల్లగౌడ్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. మంత్రి వెంట జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొండా రవిందర్‌రెడ్డి, పలుస నరసింహగౌడ్, మణిగిల్ల నాయకులుపోతులరామ్‌రెడ్డి, హోంగార్డు బాల కృష్ణ యాదవ్, నరెందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సాయికుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి


భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల,మే 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధి వర్ధంతిని అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధి భారత ప్రధానిగా ఉన్నప్పుడు దేశానికి ఎనలేని సేవలు చేశారని వారు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, జగన్నాథం, వెంకటన్న, అంజి, ప్రభాకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## వివాహా వేడుకలకు హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి


వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి, మే 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో కళ్యాణ సాయి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రిటైర్డు ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ భగవంతుగౌడ్ కుమారుడి వివాహానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. పెద్దమండడి మండలంలో మణిగిల్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి కుమార్తె వివాహానికి మంత్రి నిరంజన్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు పలుస శ్రీనివాస్‌గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రాంరెడ్డి, గ్రామ రైతు సమన్వయ అధ్యక్షులు పోతుల రామిరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ సర్పంచ్ కొండ రవీందర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణ, వేణుగోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శివకుమార్‌యాదవ్, సాయికుమార్, మొగులయ్య తదితరులు ఉన్నారు.

## ధైర్యంగా ఉండి త్వరగా కోలుకోవాలి

**బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి**


ఆర్థిక సహాయం అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి

**పెద్దమండడి,మే 21 ప్రభాతవార్త:** మంచి ఆహారం తీసుకుని త్వరగా కోలుకోవాలని మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి బిఆర్ఎస్ కార్యకర్తకు సూచించారు. ఇటీవల అనారోగ్యానికి గురై టిఆర్ఎస్ కార్యకర్త నాగరాజుకు ధైర్యం చెప్పి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం ఆదివారం మధ్యాహ్నం మోజర్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపుతున్న మేకల నాగరాజును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి మేకల నాగరాజును కలిసి తక్షణ సహాయం కింద రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రఘుప్రసాద్, మోజర్ల సర్పంచ్ సునిత తిరుపతయ్య, మోజర్ల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, ఉపసర్పంచ్ హరిచంద్రరెడ్డి, మోజర్ల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అరవిందచారి, మద్దిగట్ల టిఆర్ఎస్‌గ్రామ కమిటి అధ్యక్షులు పంతుల శివారెడ్డి, మోజర్ల సీనియర్ నాయకులు విట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత గొర్రెల నమోదు పంపిణీ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

**గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కన్వీనర్ జికె ఈదన్న**



**గద్వాల ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్రంలోని ఏడు లక్షల మంది గొల్ల కురుమ సోదరులకు గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేసి సంవత్సరాలు గడుస్తున్న పేరుకు ఒకసారిగా మూడున్నర లక్షల మందికి పంపిణీ చేసి ఇంత వరకు మళ్లీ పంపణీ చేయకుండా మిగిలిన వారికి అన్యాయం చేస్తున్నదని గత సంవత్సర కాలం నుండి డిడిలు తీయిస్తూ ఇంతవరకు గొర్రెల పంపిణీ చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమలను మోసం చేస్తున్నదని డిడిలు తీయించి గొల్ల కురుమలను మరింత అప్పులపాలు చేస్తున్నదని మొదటి విడతలో జరిగిన అక్రమాలను గుర్తించి రెండో విడతలో గొర్రెలకు బదులుగా నగదును అమలు చేయాలని వాటిద్వారా రైతు తమకు నచ్చిన గొర్రెలను కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని రైతులకు నగదు బదిలీ చేయాలని మే 22వ తేదీ జోగులాంబ గద్వా జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమ సోదరులు పెద్దఎత్తున తరలి రావాలని రెండోవిడత గొర్రెల నగదు పంపిణీ ప్రభుత్వం చేపట్టే అంతవరకు పోరాటం చేయాలని గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా కన్వీనర్ జికె ఈదన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచిన ఘనుడు రాజీవ్‌గాంధీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త:** ప్రపంచ దేశాల సంపతికి ధీటుగా మన దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి దేశ పురోగాభివృద్ధిలో రాజీవ్‌గాంధీ చేసిన పాలన ఇప్పటికి దేశ ప్రజల్లో చెరగని ముద్రగా నిలిచిపోయిందని నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు పేర్కొన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే దేశానికి పట్టుకొమ్ములైన పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందే దిశగా కొనసాగుతుందన్నారు. తొలిసారిగా పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. ప్రపంచ దేశాలతో పాటు భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు నడిపించిన దార్శనికుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి స్వార్థ చింతన లేని, దేశ ప్రయోజనాలు కాపాడే పునాదులపై పనిచేస్తూ ప్రాణాలర్పిస్తున్నారని, ఇదే తరహాలో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ బలిదానాలను గుర్తు చేశారు. యువతకు రాజీవ్‌గాంధీ మార్గదర్శిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రావు, సంతోష్‌రావు, రమేష్‌రావు, సత్యం, భీముడు, భీమయ్య, అహ్మెద్, రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగులను వేధిస్తున్న ఎపిఎం

- ఎపిఎంను తక్షణమే సస్పెండ్ చేయాలి
- స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన కూడా మహిళలకు రక్షణ ఏది..!!
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తాం
- తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ

**వీపనగండ్ల,మే 21 ప్రభాతవార్త:** స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఏదో ఒకచోట మహిళపై హత్యలు, అత్యాచారాలు మాన భంగాలు, దుర్భాషలాడటం జరుగుతుంది. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన అవి మళ్లీ పునరుద్ధం అవుతున్నాయని తెలంగాణ దండోరా, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం, వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాదిగమాట్లాడుతూ వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో మండల మహిళ సమాఖ్య కార్యాయలంలో అకౌంటెంట్ల విధులు నిర్వహిస్తున్న దివ్యాంగురాలు శ్రీలతపై ఎపిఎం రాజశేఖర్‌రెడ్డి వేధింపులకు గురి చేస్తున్నాడని, ఒక మహిళ, దివ్యాంగురాలు అని చూడకుండా శ్రీలతపై నోటికి వచ్చినట్లు మాట్లాడిన ఆధారాలు కూడా ఉన్నాయి. అదే విధంగా గతంలో కూడా మండలంలో ఉన్న బుక్ కీపర్లపై కూడా ప్రతిరోజు వేధింపులు చేయడం, కొంతమంది బుక్ కీపర్లపై కక్షకట్టి వాళ్లకు వార్నింగ్ ఇస్తూ నేను చెప్పినట్లు చేయకపోతే మిమ్ములను తీసేస్తా, ఎవనికి చెప్పు కుంటారో చెప్పుకోండి అంటూ కొంత మందిని కక్ష కట్టి వేధిస్తున్న ఇలాంటి దౌర్భాగ్యుడ్నితక్షణమే విధుల నుండిసస్పెండ్ చేయాలని కోరారు. శ్రీలతపై చాలాసందర్భాల్లో అనరానిమాటలతోమానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నాడు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అకౌంటెం ట్‌గా పని చేస్తున్న శ్రీలతతన పనితాను చేస్తూ, ఐకెపి, విఓఎల పనులు కూడా చేస్తుంటే చరవాణిలో నువ్వేం తమాషాలు చేస్తున్నావా తిక్క తిక్కగా ఉందా అంటూనోటికి వచ్చినట్లుమాట్లాడడంఎంతవరకు సమంజసమని అన్నారు. మహిళదివ్యాంగురాలుశ్రీలతకు న్యాయంజరిగే వరకు తెలంగాణ దండోరా, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం ఆమెఅండగా ఉంటుందని తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి అతనిని తక్షణమే విధుల నుండి సస్పెర్ చేయాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయాన్ని ముట్ట డిస్తామని హెచ్చరించారు.

# మక్తల్ షాపులో రూ.2000ల నోటు చెల్లదు!

**అడిగిన వారిపై దాడికి ప్రయత్నించిన నిర్వాహకులు**


రూ 2 వేల నోట్లు తీసుకోబడవు అన్ని బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,మే21 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న దుర్గా వైన్ షాపు దగ్గర కొందరు రూ. 2 వేల నోటు తీసుకుని వెళ్లి మందు ఇవ్వాలని కోరారు. కానీ నీకు తెలివి ఉందా చదువుకున్నావా లేదా అంటూ 2 వేల రూపాయల నోటు తీసుకొచ్చిన వ్యక్తిపై అక్కడ ఉండే నిర్వాహకులు దాడికి యత్నించారు. వైన్‌షాపు ముందు 2వేల నోటు చెల్లదని బోర్డు ఏర్పాటు చేశారు. అదేవిధంగా అటుగా వెళ్తున్న వారు మీడియా వార్తలు కవర్ చేయడానికి విడియో రికార్డు చేస్తుంటే నిర్వాహకులు ఫోన్ లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ వైన్స్ ఎవరిదో తెలవదా లేకపోతే మీ అంతు చూస్తామంటూ అధికారులకు ఏం చెప్తారో చెప్పుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. మూడు రోజుల ముందే 2వేల రూపాయల నోటు చెల్లదని బోర్డు పెట్టిన వైన్‌షాపు యజమానులపై చర్యలు తీసుకుంటారా లేక ఎక్సైజ్‌శాఖ అధికారులు మామూళ్ల మత్తులో తూగుతారా వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అట్టహాసంగా జన హృదయ నేత గోళి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు


గోళి శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన వేడుకలు తెలుపుతున్న ఎమ్మెల్యే


వృద్ధులకు చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 21 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. వేడుకలకు కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, జీఆర్ఎస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్, మైసిగండి, ఆమనగల్లు, వెల్దండ మీదుగా కల్వకుర్తి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి సందడి చేశారు. ర్యాలీలో జీఎస్ఆర్‌కు అనుకూల నినాదాలతో జాతీయ రహదారి అడుగడుగున హోరెత్తించారు. ర్యాలీలో గోళి శ్రీనివాస్‌రెడ్డి ఓపెన్ టాప్ జీపుపై నిలబడి ప్రజలకు అభివాదం చేస్తు ఆకట్టుకున్నారు. కడ్తాల్, మైసిగండి, విఠాయి పల్లి, ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తిలో పార్టీ శ్రేణులతో కలిసి శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. కడ్తాల్‌లో భారీ గజమాలను క్రేన్‌తో గోళి శ్రీనివాస్‌రెడ్డికి వేసి అభిమానులు సన్మానించారు. మైసిగండి మైసమ్మ దేవాలయం వద్దశ్రీనివాస్‌రెడ్డిఅమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. రాఘాయి పల్లి వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీపోతుగంటిరాములు, ఢిల్లీలో రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథ్, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు, ప్రజా సంఘాల నేతలు జీఎస్సార్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. నాయకులతో కలిసి గోళి శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేశారు. సుమారు 2500 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పలు చోట్ల మొక్కలునాటి వివిధ సేవాకార్యక్రమాలునిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గోళి శ్రీనివాస్‌రెడ్డికి మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలుగువ్వల బాలరాజు, మర్రి జనార్ధన రెడ్డి, లక్ష్మారెడ్డి, సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాదిలాల్‌తో పాటు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి బీఆర్ఎస్ నేత బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాలపురంశ్రీనివాస్‌రెడ్డి, దశరథ్‌నాయక్, కమ్లీ మోత్యానాయక్, గంప వెంకటేష్, గూడురు లక్ష్మినరసింహరెడ్డి, వీరయ్య ఉన్నారు.



# సమష్టిగా బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిద్దాం కాంగ్రెస్‌లోకి రండి

**మెగారెడ్డి లాంటి ప్రజల నాయకుడు కాంగ్రెస్‌లో చేరితే విజయం కాంగ్రెస్‌దే**


మెగారెడ్డిని కలిసిన శివసేనారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం చోటు చేసుకోబోతున్నదని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకాపు శివసేనారెడ్డి తెలిపారు. ఇటీవల అధికార బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిబయటికి వచ్చిన పెద్దమండడి ఎంపిపి మెగారెడ్డిని ఆదివారం ఒక ఫంక్షన్‌లో శివసేనారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మెగారెడ్డితో శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో పట్టున్న మీలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరితే వనపర్తిలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. మెగారెడ్డితో పాటు ఘనపూర్ నాయకులు సాయిచరణ్‌రెడ్డి, వనపర్తి ఎంపిపి కిచ్చరెడ్డిలు కాంగ్రెస్‌లో చేరాలని పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తప్పక గెలుస్తాదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మెగారెడ్డి మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మెగారెడ్డి వెంట కాంగ్రెస్ అసమ్మతి కౌన్సిలర్లు బ్రహ్మం, వెంకటేష్, టిఆర్ఎస్ యువసేన నాయకులు తిరుపతిరెడ్డి, తిరుపతియాదవ్ తదితరులున్నారు.

# గూరకొండలో గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం


గూరకొండలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

**దేవరకద్ర,మే 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గూరకొండలో ఆదివారం గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ నెల 23 వరకు ఈ మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మహోత్సవాల మొదటిరోజు గణపతిపూజతో మహోత్సవాలకు సాంప్రదాయరీతిలో శ్రీకారం చుట్టారు. అలాగే పుణ్యాహవచనం, ఋత్విక్ వరనం, అఖండ దీపారాధన, మంగళ ద్రవ్యములు, మంగళవాయిద్యములచే షోడశస్థంబ ప్రవేశం, షోడశస్థంబ పూజ, ద్వారముల పూజ, అష్టదిక్పాలకుల పూజ, అంకురార్పణం, సర్వతోభద్ర మండల అవహానపూజలు, కలశ స్థాపన, ముఖ్యదేవత అవహానం, ప్రసాదవాస్తు మండల దేవతా అవాహనం పూజలు అగ్ని ప్రతిష్టాపనం, నవగ్రహముల అవహావనం పూజలు, విగ్ర హముకు అగ్న్యుత్తారశ జలాదివాసం నిర్వహించారు. నవగ్రహముల హోమం, వాస్తుదేవతల హోమం, మహమంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే విగ్రహములకు మహాస్నపనము ప్రదోష పూజ, విగ్రహాలకు ధాన్యాదివాసం, శయ్యాదివాసం, స్వస్తివాచనం పూజలు నిర్వహించారు. భక్తులకుఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు గ్రామస్థులు అధికసంఖ్యలో హాజరయ్యారు. దీంతో గూరకొండ భక్తిపారవశ్యంతో పులకించి పోయింది. ఒక్కసారిగా పవిత్ర వాతావరణం నెలకొంది.

**నేడు యంత్రప్రతిష్టాన పూజ:** దేవరకద్ర మండలం గూరకొండలో గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా రెండవరోజు యంత్రప్రతిష్టాన పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే వివిధ హోమాలను నిర్వహించనున్నారు. నేత్రోన్మిలనం, అష్టదిక్పాలకులకు బలిహారం, పూర్ణాహుతిలతోపాటు వివిద పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## వైభవోపేతంగా కొనసాగుతున్న బొడ్రాయి పండగ ఉత్సవాలు


శోభాయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు

**కోయిల్‌కొండ,మే 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గత రెండు రోజుల నుండి బొడ్రాయి పండగ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం గ్రామస్తుల భక్తి పాటలు, భజనలతో శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం నుంచి శోభాయాత్ర బయలుదేరి గ్రామమంతా కలియ తిరుగుతూ శ్రీ ఆది ఆంజనేయస్వామి దేవాలయం వరకు చేరుకుని అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శోభాయాత్రకు గ్రామస్తులు పెద్ద ఎత్తున కదిలివచ్చి ఉత్సవాల్లో పాలు పంచుకోవడం జరిగింది. నేడు సోమవారం బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగాకొనసాగుతుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరారు. గ్రామంలోని గ్రామస్తులు పాల్గొన్నారు.

**విశ్రాంతి తీసుకుంటున్న మల్లు భట్టి విక్రమార్కను**

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**నవాబ్‌పేట,మే 21 ప్రభాతవార్త:** రాష్ట్ర సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విరామం కొనసాగుతుండంతో ఆదివారం నవాబ్‌పేట మండలంలోని రుక్కుంపల్లి గ్రామంలో విశ్రాంతి గృహందగ్గర నిర్వహించిన మీడియాసమావేశంలో సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క తదితర నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీపిసిసి అధ్యక్షులు ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ ఎంపి మదన్‌మోహన్ లాల్, కుసుమకుమార్, జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శిజనుంపల్లి అనిరుద్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం గత మూడు రోజుల నుంచి అస్వస్థతకు గురైవిశ్రాంతి తీసుకుంటున్న మల్లు భట్టివిక్రమార్కను పరామర్శించి ఆయన ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## కల్వకుర్తిలో సోమ, మంగళవారాల్లో విద్యుత్ అంతరాయం

**కల్వకుర్తి,మే21 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో సోమ, మంగళవారాల్లో 33 కేవీ లైన్ యొక్క పనులు ఐపీడీఎస్ ఉప కేంద్రం వరకు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉప కేంద్రం నుంచి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. పట్టణంలో విద్యానగర్, తిలక్‌నగర్, కళ్యాణ్‌నగర్, వాసవీనగర్, హైదరాబాద్ చౌరస్తా, అశోక్ థియేటర్ కట్ట, గాంధీనగర్, హైదరాబాద్ రోడ్డు, దేవరకొండ రోడ్డు, జేపీనగర్, రాంనగర్‌తాండ, భగత్‌సింగ్‌తడాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు విద్యుత్ అంతరాయం విషయాన్ని గుర్తించుకొని సహకరించాలన్నారు.

## మేడికొండను మండల కేంద్రంగా గుర్తించాలని దీక్ష

**గద్వాల ప్రతినిధి,మే 21 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలోని మేడికొండ మండలం కావాలని, దీక్ష శిబిరాన్ని సందర్శించి నిరాహార దీక్షలో అలంపూర్ బిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు ఆర్. కిశోర్ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మా పార్టీ తరపున మేడికొండ మండలం కావడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, అన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాన్ని మండలం చేస్తే అభివృద్ధి చెందుతుందన్నారు. వీరివెంట అయిజ మాజీ ఎంపిటిసి జయన్న ముని, రామకృష్ణ, ద్వారకా రాముడు, ఆనంద్, విజయ్, అనిల, ఆనంద్, లక్ష్మన్న, మహేష్, మల్లేష్, తరుణ్, మేడికొండ గ్రామ ప్రజలు, మేడికొండ సాధన కమిటి సభ్యులు పాల్గొన్నారు.

